# టీఆర్‌టీ-2017

## సివిక్స్

# ప్రతిభ

★ ఉపరాష్ట్రపతి ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలో సభ్యులుగా ఎవరుంటారు? జ: 1
1) పార్లమెంట్ మొత్తం సభ్యులు 2) పార్లమెంట్‌కి ఎన్నికైన సభ్యులు
3) రాజ్యసభ సభ్యులు 4) లోక్‌సభ సభ్యులు, శాసనసభ్యులు

★ మినీ రాజ్యాంగంగా పేరొందిన 42 వ రాజ్యాంగ సవరణ చట్టానికి (1976) కారణమైన ప్రధానమంత్రి ఎవరు? జ: 3
1) మొరార్జీ దేశాయ్ 2) లాల్‌బహదూర్‌శాస్త్రి 3) ఇందిరా గాంధీ 4) చరణ్‌సింగ్

# రాజ్యం మౌలిక లక్షణం కానిది ఏది...?

**1.** కుటుంబ వ్యవస్థలకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.
1) సమష్టి కుటుంబం - మూడు తరాల వారుంటారు.
2) పెద్ద కుటుంబం - 10 నుంచి 12 మంది సభ్యులుంటారు.
3) చిన్న కుటుంబం - ఆదర్శ కుటుంబంగా పేరొందింది
4) వ్యష్టి కుటుంబం - వ్యక్తిగత స్వేచ్ఛ పరిమితంగా ఉంటుంది.

**2.** కుటుంబ విషయాల్లో స్త్రీలకే నిర్ణయాధికారం ఉండే 'మాతృస్వామిక కుటుంబ వ్యవస్థను' సమర్థించిందెవరు?
1) జెంక్స్ 2) మోర్గాన్
3) A, B 4) హెన్రీమెయిన్

**3.** 'కుటుంబం కొంతమంది వ్యక్తుల సమూహం. ఈ సమూహం వివాహం ద్వారా గానీ, రక్తసంబంధం ద్వారా గానీ, దత్తత ద్వారా గానీ ఏర్పడుతుంది' అని ఎవరు పేర్కొన్నారు?
1) హెచ్.జె. లాక్ 2) మెకైవర్
3) జెన్నర్ 4) బ్లంట్‌ష్లీ

**4.** గ్రామీణ సమాజం లక్షణం కానిది ఏది?
1) వివిధ రకాల వృత్తుల వారుంటారు
2) సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం
3) కులవృత్తులు, కళాకారుల నిలయం
4) లిపిలేని భాషలను మాట్లాడతారు

**5.** భారత ప్రభుత్వం వరకట్న నిషేధ చట్టాన్ని ఎప్పుడు రూపొందించింది?
1) 1961 2) 1965 3) 1972 4) 1988

**6.** రాజ్యం మౌలిక లక్షణం కానిది ఏది?
1) ప్రజలు, ప్రదేశం 2) ప్రభుత్వం
3) సార్వభౌమాధికారం 4) న్యాయం

**7.** ఆదర్శ రాజ్య జనాభా ఎంతకు మించరాదని ప్లేటో పేర్కొన్నారు?
1) 5500 2) 5040 3) 10,000 4) 12500

**8.** భారతదేశంలో స్థానిక స్వపరిపాలనా సంస్థల పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?
1) లార్డ్ రిప్పన్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ కర్జన్ 4) చార్లెస్ మెట్‌కాఫ్

**9.** 73 వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ భద్రతను కల్పించిన ప్రధాని ఎవరు?
1) వి.పి. సింగ్ 2) చంద్రశేఖర్
3) పి.వి. నరసింహారావు 4) వాజ్‌పేయీ

**10.** బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసు చేసిన 3 అంచెల పంచాయతీరాజ్ విధానాన్ని 1959 అక్టోబరు 2 న అమలు చేసిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) ఉత్తర్ ప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

**11.** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత శాతం సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని 73 వ రాజ్యాంగ సవరణ చట్టం నిర్దేశించింది?
1) $\frac{1}{2}$ 2) $\frac{2}{3}$ 3) $\frac{1}{3}$ 4) $\frac{1}{4}$

**12.** స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు నిర్దేశిస్తున్న స్థానాలు ఎంత శాతం?
1) $\frac{1}{2}$ 2) $\frac{1}{3}$ 3) $\frac{2}{3}$ 4) $\frac{1}{4}$

**13.** తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామపంచాయతీని గుర్తించండి.
1) హాజిపల్లి 2) గంగదేవపల్లి
3) అంకాపూర్, రామచంద్రాపురం 4) పైవన్నీ

**14.** యశస్విని అనే అమ్మాయి గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికైంది. ఆమె వయసు ఎంత ఉండొచ్చు?
1) 18 సంవత్సరాలు 2) 21 సంవత్సరాలు
3) 25 సంవత్సరాలు 4) 19 సంవత్సరాలు

**15.** తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు గ్రామపంచాయతీలకు బదిలీ చేయని అంశాన్ని గుర్తించండి.
1) సంత/ మార్కెట్ మీద అధికారం, భూమి అభివృద్ధి
2) అటవీ ఉత్పత్తులు, కుటీర పరిశ్రమలు, పేదలకు గృహనిర్మాణం
3) పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు, విద్యుత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ
4) పైవన్నీ



రచయిత
బి. సత్యనారాయణ
విషయ నిపుణులు

**16.** జిల్లా పరిషత్‌లో ఉండే స్థాయీ సంఘాల సంఖ్య ఎంత?
1) 5 2) 6 3) 7 4) 9

**17.** గ్రామపంచాయతీలకు $\frac{1}{3}$ వ వంతు ఆదాయం కింది ఏ వనరుల ద్వారా లభిస్తుంది?
1) ఇంటి పన్ను 2) భూమి శిస్తు
3) ప్రకటనలపై పన్ను 4) A, B

**18.** గ్రామపంచాయతీల ఏర్పాటును నిర్దేశిస్తున్న ఆర్టికల్ ఏది?
1) ఆర్టికల్ 40 2) ఆర్టికల్ 44
3) ఆర్టికల్ 46 4) ఆర్టికల్ 49

**19.** మన దేశంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంగా ఏ రోజును నిర్వహిస్తున్నారు?
1) ఏప్రిల్ 14 2) అక్టోబరు 2
3) ఏప్రిల్ 24 4) నవంబరు 14

**20.** మన రాష్ట్రంలో గ్రామపంచాయతీల ఎన్నికల వివాదాలను ఎవరు పరిష్కరిస్తారు?
1) సెషన్స్ కోర్ట్ 2) మున్సిఫ్ కోర్ట్
3) రాష్ట్ర ఎన్నికల సంఘం 4) హైకోర్టు

**21.** సాధారణంగా గ్రామపంచాయతీ సమావేశాలు ఏ విధంగా ప్రారంభమవుతాయి?
1) గత సమావేశపు నివేదిక ఆధారంగా
2) వచ్చే సమావేశపు ప్రణాళిక మేరకు
3) గ్రామస్తుల తీర్మానం మేరకు
4) ఎంపీడీవో ప్రసంగం

**22.** గ్రామపంచాయతీల ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయి?
1) పార్టీరహితంగా 2) పార్టీల గుర్తుల ఆధారంగా
3) A, B
4) పాక్షికంగా - పార్టీల గుర్తుల వినియోగం

**23.** మన దేశంలో పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 2001 2) 2002 3) 2003 4) 2004

**24.** పురపాలక సంఘాల్లో చెత్తను సేకరించడం, తొలగించడం మొదలైన పనులను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడాన్ని ఏమంటారు?
1) ఔట్ సోర్సింగ్ 2) కాంట్రాక్టింగ్
3) సబ్ కాంట్రాక్టింగ్ 4) స్వచ్ఛ కాంట్రాక్టింగ్

**25.** మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల నుంచి ఎన్నికయ్యే సభ్యులను ఏమంటారు?
1) కౌన్సిలర్లు 2) కార్పొరేటర్లు
3) మేయర్లు 4) డివిజనర్లు

**26.** 'ఆకాశగంగ' అనే పేరుతో ప్రత్యేక తాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న తెలంగాణలోని పట్టణాన్ని గుర్తించండి.
1) వేములవాడ 2) హన్మకొండ
3) వికారాబాద్ 4) సంగారెడ్డి

**27.** దిగువ పేర్కొన్న అంశాల్లో సరికానిది గుర్తించండి.
1) 74 వ రాజ్యాంగ సవరణ చట్టం - పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ భద్రత
2) పట్టణ ప్రభుత్వాల ఎన్నికల వివాదాల పరిష్కారం - జిల్లా సెషన్స్ కోర్ట్
3) 73 వ సవరణ చట్టం ప్రకారం పంచాయతీరాజ్‌కు బదిలీ చేయాల్సిన అధికారాలు - విధులు: 29
4) 74 వ సవరణ చట్టం ప్రకారం పట్టణ ప్రభుత్వాలకు బదిలీ చేయాల్సిన అధికారాలు - విధులు: 8

**28.** మన దేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను 1687 లో ఆంగ్లేయులు ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) కలకత్తా 2) బాంబే
3) మద్రాస్ 4) భీమునిపట్నం

**29.** ప్రపంచ పార్లమెంట్‌లకు మాతగా ఏ దేశ పార్లమెంట్‌ను పేర్కొంటారు?
1) అమెరికా 2) బ్రిటన్
3) దక్షిణాఫ్రికా 4) జపాన్

**30.** మన దేశ పార్లమెంట్ తొలి సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1952 ఏప్రిల్ 3 2) 1952 ఏప్రిల్ 17
3) 1952 మే 13 4) 1952 జులై 18

**31.** రాజ్యసభ పదవీకాలం ఎంత?
1) ఆరేళ్లు 2) అనిశ్చితం
3) శాశ్వతం 4) అయిదేళ్లు

**32.** దిగువ పేర్కొన్న అంశాల్లో సరికానిది గుర్తించండి.
1) లోక్‌సభకు పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసు: 25 సంవత్సరాలు
2) రాజ్యసభకు పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసు: 30 సంవత్సరాలు
3) రాష్ట్ర విధానసభలకు పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసు: 21 సంవత్సరాలు
4) రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలంటే ఉండాల్సిన కనీస వయసు: 35 సంవత్సరాలు

**33.** ప్రతి రెండేళ్లకోసారి ఎంతమంది రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తారు?
1) $\frac{2}{3}$ 2) $\frac{1}{3}$ 3) $\frac{1}{4}$ 4) $\frac{1}{2}$

**34.** లోక్‌సభ ఆమోదించి పంపిన ఆర్థిక బిల్లులను రాజ్యసభ ఎంత కాలంలోగా తప్పనిసరిగా ఆమోదించాలి?
1) 7 రోజులు 2) 14 రోజులు
3) 21 రోజులు 4) 30 రోజులు

**35.** రాజ్యసభలో వివిధ రాష్ట్రాలకు కేటాయించిన సీట్ల సంఖ్యకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1) తెలంగాణ - 7 2) ఆంధ్రప్రదేశ్ - 11
3) ఉత్తర్ ప్రదేశ్ - 31 4) మహారాష్ట్ర - 21

**36.** మన దేశంలో నూతన అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేయాలంటే $\frac{2}{3}$ ప్రత్యేక మెజార్టీతో ముందుగా ఎవరు ఒక తీర్మానాన్ని ఆమోదించాలి?
1) రాష్ట్ర శాసనసభలు 2) కేంద్రపాలిత ప్రాంతాలు
3) రాజ్యసభ 4) లోక్‌సభ

**37.** కిందివాటిలో సరికానిది గుర్తించండి.
1) రాజ్యసభకు అధ్యక్షుడిగా ఉపరాష్ట్రపతి వ్యవహరిస్తారు
2) రాజ్యసభకు తొలి అధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
3) రాజ్యసభకు ప్రస్తుత అధ్యక్షుడు ఎం. వెంకయ్యనాయుడు
4) రాజ్యసభకు ప్రస్తుత నాయకుడు మల్లిఖార్జున్ ఖర్గే

**38.** లోక్‌సభకు కేవలం ఒక్కొక్క స్థానం మాత్రమే కలిగి ఉన్న రాష్ట్రాల సముదాయంలో లేనిది గుర్తించండి.
1) సిక్కిం 2) నాగాలాండ్
3) మేఘాలయ 4) మిజోరం

**39.** లోక్‌సభకు సంబంధించి సరికానిది ఏది?
1) ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్య: 545
2) రాష్ట్రాల నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించేవారు: 530
3) కేంద్రపాలిత ప్రాంతాల నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించేవారు: 13
4) రాష్ట్రపతి లోక్‌సభకు నామినేట్ చేసేవారు: 12

**40.** 84 వ రాజ్యాంగ సవరణ చట్టం (2001) ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభ్యుల నియోజకవర్గాల సంఖ్యను ఎప్పటివరకు మార్చరాదని అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం నిర్ణయించింది?
1) 2018 2) 2020 3) 2026 4) 2030

**41.** లోక్‌సభలో ఏదైనా బిల్లును ఆమోదించే సందర్భంలో ఓటింగ్ నిర్వహించినప్పుడు బిల్లుకు అనుకూలంగా, వ్యతిరేకంగా సమాన ఓట్లు వచ్చినప్పుడు లోక్‌సభ స్పీకర్ వినియోగించుకునే ఓటు ఏది?
1) నిర్ణాయక ఓటు 2) కాస్టింగ్ ఓటు
3) కొసరు ఓటు 4) పైవన్నీ

**42.** లోక్‌సభలో వివిధ రాష్ట్రాలకు కేటాయించిన సీట్లకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1) తెలంగాణ - 17 2) రాజస్థాన్ - 25
3) తమిళనాడు - 23 4) ఆంధ్రప్రదేశ్ - 25

**43.** రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ సంవత్సరానికి ఎన్నిసార్లు సమావేశం కావాలి?
1) 6 2) 3 3) 2 4) నాలుగుసార్లు

**44.** దిగువ పేర్కొన్న అంశాల్లో సరికానిది ఏది?
1) ప్రోరోగ్ - రాష్ట్రపతి పార్లమెంట్ సమావేశాలను దీర్ఘ కాలం పాటు వాయిదా వేయడం
2) సమన్స్ - రాష్ట్రపతి పార్లమెంట్ సమావేశాలను ప్రారంభించడం
3) డిసాల్వ్ - రాష్ట్రపతి పార్లమెంట్‌ను రద్దు చేయడం
4) డిసాల్వ్ - రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేయడం

**45.** రాష్ట్ర జాబితాలో లేని అంశాన్ని గుర్తించండి.
1) ప్రజా భద్రత 2) కర్మాగారాలు
3) వ్యవసాయం 4) అమ్మకం పన్ను

**46.** పార్లమెంట్ సమావేశాలు లేనప్పుడు దేశ శ్రేయస్సు కోసం ఆర్టికల్ 123 ప్రకారం రాష్ట్రపతి జారీచేసే 'ఆర్డినెన్స్' గరిష్ఠ జీవిత కాలం ఎంత?
1) పార్లమెంట్ సమావేశమైన 6 వారాలు
2) 6 నెలల 6 వారాలు
3) 7 $^{1}/_{2}$ నెలలు
4) పైవన్నీ సరైనవే

**47.** మన దేశంలో 1962 లో జాతీయ అత్యవసర పరిస్థితిని తొలిసారిగా విధించిన రాష్ట్రపతి ఎవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
3) జ్ఞానీ జైల్‌సింగ్
4) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

**48.** 1978 లో 44 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా జాతీయ అత్యవసర పరిస్థితి విధింపునకు సంబంధించి ఆంతరంగిక అల్లకల్లోలాలు అనే పదాన్ని తొలగించి, సాయుధ దళాల తిరుగుబాటు అనే పదాన్ని చేర్చిన ప్రధాని ఎవరు?
1) ఇందిరా గాంధీ 2) రాజీవ్ గాంధీ
3) మొరార్జీ దేశాయ్ 4) చరణ్‌సింగ్

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 12-1 | 23-4 | 34-2 | 45-2 |
| 2-3 | 13-4 | 24-3 | 35-4 | 46-4 |
| 3-1 | 14-2 | 25-2 | 36-3 | 47-2 |
| 4-4 | 15-4 | 26-1 | 37-4 | 48-3 |
| 5-1 | 16-3 | 27-4 | 38-3 | |
| 6-4 | 17-4 | 28-3 | 39-4 | |
| 7-2 | 18-1 | 29-2 | 40-3 | |
| 8-1 | 19-3 | 30-3 | 41-4 | |
| 9-3 | 20-2 | 31-3 | 42-3 | |
| 10-1 | 21-1 | 32-3 | 43-3 | |
| 11-3 | 22--1 | 33-2 | 44-3 | |

# వడగాలులను ఏ పవనాలు అని పిలుస్తారు?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం

## గతంలో వచ్చిన ప్రశ్నలు

1. కింది వాటిలో 'కొరియాలిస్' ఎఫెక్ట్ ఫలితం ఏది? (DSC - 2012)
   1) దీని మూలంగా ఉత్తరార్ధ గోళంలో వీచే పవనాలు ఎడమ వైపునకు నెట్టబడుతున్నాయి
   2) దీని మూలంగా ఉత్తరార్ధ గోళంలో వీచే పవనాలు కుడి వైపునకు, దక్షిణార్ధ గోళంలో వీచే పవనాలు ఎడమ వైపునకు నెట్టబడుతున్నాయి
   3) దీని మూలంగా దక్షిణార్ధ గోళంలో వీచే పవనాలు కుడి వైపునకు నెట్టబడుతున్నాయి
   4) దీని మూలంగా ఉత్తర, దక్షిణార్ధ గోళాలు రెండింటిలోనూ పవనాలు కుడి వైపునకు నెట్టబడుతున్నాయి
2. వాతావరణంలోని ఏ పొర విమాన ప్రయాణానికి అనుకూలం? (DSC - 2012)
   1) ట్రోపో 2) ఐనో
   3) శూన్యావరణం 4) స్ట్రాటో
3. పశ్చిమ కనుమలకు 'పవన మార్గం'లో ఉన్న మహాబలేశ్వరంలో ఏ రకం వర్షపాతం సంభవిస్తుంది? (DSC - 2012)
   1) సంవహన 2) వ్యతిరేక చక్రవాత
   3) పర్వతీయ 4) చక్రవాత
4. వాతావరణంలోని ఏ పొర రేడియో తరంగాలను వెనకకు తిప్పి, భూ ఉపరితలానికి పంపుతుంది? (TET - 2012)
   1) స్ట్రాటో 2) ఐనో
   3) ట్రోపో 4) శూన్యావరణం
5. కింది వాటిలో 'ప్రపంచ పవనాలు' కానివి? (TET - 2017)
   1) వ్యాపార పవనాలు 2) ధృవ పవనాలు
   3) రుతు పవనాలు 4) పశ్చిమ పవనాలు
6. భూమి నుంచి ప్రసారమయ్యే రేడియో తరంగాలు ఏ పొరలో అయాన్ల కారణంగా తిరిగి భూమికి పరావర్తనం చెందుతాయి? (TET - 2017)
   1) ట్రోపో 2) థర్మో
   3) స్ట్రాటో 4) మీసో
7. నీటి ఆవిరి నీటి బిందువులుగా లేదా మంచు స్ఫటికాలుగా మారే ప్రక్రియను ఏమంటారు? (TET - 2017)
   1) బాష్పీభవనం 2) ద్రవీభవనం
   3) అవపాతం 4) ఆర్ద్రత
8. ఉప ఆయనరేఖ అధిక పీడన మేఖల నుంచి ఉప ధృవ అల్పపీడన మేఖల వైపునకు వీచే పవనాలను ఏమంటారు? (TET - 2014)
   1) కాలాన్ని బట్టి వీచే పవనాలు
   2) స్థానిక పవనాలు 3) పశ్చిమ పవనాలు
   4) వ్యాపార పవనాలు
9. ఒక నిర్దిష్ట పరిమాణంలో గాలిలో ఉన్న నీటి ఆవిరి బరువును ఏమంటారు? (TET - 2014)
   1) సాపేక్ష ఆర్ద్రత 2) విశిష్ట ఆర్ద్రత
   3) వాతావరణ ఆర్ద్రత
   4) నిర్దిష్ట ఆర్ద్రత
10. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? (TET - 2014)
    1) టైఫూన్లు 2) హరికేన్లు
    3) తుఫానులు 4) విల్లీ-విల్లీ
11. ఉష్ణోగ్రత తగ్గినప్పుడు వాతావరణంలోని పీడనం...? (TET - 2012)
    1) తగ్గుతుంది 2) పెరుగుతుంది
    3) తటస్థం 4) బరువెక్కుతుంది
12. 'చినూక్' అనేది కింది వాటిలో దేనికి ఉదాహరణ? (TET - 2012)
    1) స్థానిక పవనాలు 2) రుతు పవనాలు
    3) ప్రపంచ పవనాలు
    4) వ్యాపార పవనాలు
13. రుతుపవన కాలంలో వీచే పవనాలు కింది వాటిలో ఏ రకానికి చెందుతాయి? (TET - 2011)
    1) కాలాన్ని బట్టి వీచే పవనాలు
    2) స్థానిక పవనాలు
    3) ప్రపంచ పవనాలు
    4) స్థానిక, ప్రపంచ పవనాలు
14. ఆండీస్ పర్వత ప్రాంతంలో వీచే ప్రాంతీయ వల్లగాలులను ఏమంటారు? (TET - 2016)
    1) మిస్ట్రాల్ 2) ప్యూనా
    3) లూ 4) పాంపెరో
15. వాతావరణంలో అదృశ్యంగా ఉండే నీటి ఆవిరిని ఏమంటారు? (TET - 2016)
    1) అవపాతం 2) ఆర్ద్రత
    3) ద్రవీభవనం 4) బాష్పీభవనం
16. 'కెటబాటిక్ పవనాలు' అని వేటినంటారు? (DSC - 2006)
    1) తడిగాలులు
    2) వేడి గాలులు 3) పొడి గాలులు
    4) దట్టమైన చలిగాలులు
17. శీతోష్ణస్థితి వర్గీకరణలో 'థార్న్‌థ్వైట్' అనుసరించిన పద్ధతి ఏది? (DSC - 2006)
    1) వర్షపాత విలువలు
    2) వాతావరణంలోని ఆర్ద్రత
    3) నెలసరి ఉష్ణోగ్రత
    4) జల సంతులన భావన
18. 'ఉష్ణోగ్రత విలోమనం' ఏ ప్రాంతంలో సంభవిస్తుంది? (DSC - 2006)
    1) ఇరుకుగా ఉండే పర్వత ప్రాంత లోయలు
    2) అటవీ ప్రాంతాలు 3) తీర మైదానాలు
    4) వర్షాచ్ఛాయ ప్రదేశాలు
19. శీతోష్ణస్థితిలో ఉన్న వ్యత్యాసాలను నిర్ణయించడంలో ప్రధాన పాత్ర పోషించే అంశాలు? (DSC - 2008)
    1) జల భాగాలు, ఉష్ణోగ్రత
    2) దేశ వైశాల్యం, నిమ్నోన్నతాలు
    3) జనాభా, వనరులు
    4) తీర ప్రాంతాలు, పీఠభూములు
20. కరేబియన్ సముద్ర ప్రాంతాల్లో చక్రవాతాలను ఏమంటారు? (DSC - 2008)
    1) విల్లీ-విల్లీలు 2) హరికేన్లు
    3) టోర్నడోలు 4) తుఫాన్లు
21. ఏ మహాసముద్ర ప్రాంతాల్లో ఏర్పడే చక్రవాతాలను 'టైఫూన్లు' అని పిలుస్తారు? (DSC - 2008)
    1) ఆర్కిటిక్ 2) అట్లాంటిక్
    3) హిందూ మహాసముద్రం
    4) పశ్చిమ పసిఫిక్

### సమాధానాలు

1) 2 2) 4 3) 3 4) 2 5) 3
6) 2 7) 2 8) 3 9) 4 10) 2
11) 2 12) 1 13) 1 14) 2 15) 2
16) 4 17) 4 18) 1 19) 2 20) 2
21) 4

## మాదిరి ప్రశ్నలు

1. సముద్ర సమీప ప్రాంతంలో ఏ వాతావరణ ప్రక్రియ వల్ల మనుషులకు కొంత అసౌకర్యంగా ఉంటుంది?
   1) బాష్పీభవనం 2) ద్రవీభవనం
   3) అవపాతం 4) ఆర్ద్రత
2. కింది వాటిలో ఏ వాతావరణ పొరలో వివిధ వాయువుల నిష్పత్తి వేర్వేరుగా ఉంటుంది?
   1) ఎక్సో 2) మీసో
   3) స్ట్రాటో 4) ట్రోపో
3. జెట్ విమానాలు ఎగరడానికి స్ట్రాటో ఆవరణం అనువుగా ఉంటుంది. దీనికి ప్రధాన కారణం?
   1) ఆ ఆవరణంలో మేఘాలు ఉండకపోవడం
   2) విద్యుదావేశ అయాన్లు ఉండటం
   3) సాధారణ ఉష్ణోగ్రత క్షీణతాక్రమం జరగడం
   4) రేడియో తరంగాల ఆటంకాలు లేకపోవడం
4. వాతావరణంలో పరమాణువులు ఎక్కువగా ఉంటే పీడనం...?
   1) తటస్థం 2) పెరుగుతుంది
   3) తగ్గుతుంది 4) తగ్గుతూ పెరుగుతుంది
5. భారత ద్వీపకల్పంలో నైరుతి రుతు పవనాలు ఏర్పడటానికి ప్రధాన కారణం?
   1) డోల్‌డ్రమ్స్ ప్రభావం
   2) ఆయనరేఖ అభిసరణ ప్రాంత పీడన ప్రభావం
   3) కొరియాలిస్ ప్రభావం
   4) సమశీతోష్ణ మండల అల్ప పీడన ప్రభావం
6. వడగాలులను ఏ పవనాలు అని పిలుస్తారు?
   1) ఫోన్ 2) లూ
   3) పాంపెరో 4) మిస్ట్రాల్
7. వివిధ ప్రాంతాల్లోని స్థానిక పవనాలకు ఉన్న పేర్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
   1) ఉత్తర అమెరికా – మిస్ట్రాల్
   2) యూరప్ – ఫోన్
   3) దక్షిణ అమెరికా – పాంపెరో
   4) న్యూజిలాండ్ – నార్వెస్టర్
8. 20°C ఉష్ణోగ్రత వద్ద ఘనపు మీటర్ గాలిలో అత్యధికంగా ఎన్ని గ్రాముల నీటి ఆవిరి ఉండటానికి అవకాశం ఉంది?
   1) 50 2) 60 3) 80 4) 100
9. ఊర్ధ్వ ప్రసరణ మేఘాలను ఏమంటారు?
   1) సిర్రస్ 2) క్యుములస్
   3) నింబస్ 4) స్ట్రాటస్
10. భూఉపరితలం వద్ద వల్లటి పొర మీదుగా వాన కురుస్తున్నప్పుడు వర్ష బిందువులు మంచుగా గడ్డకట్టి కింద పడే వాటిని ఏమంటారు?
    1) హిమపాతాలు 2) మంచు స్ఫటికాలు
    3) వడగళ్లు 4) హిమ శిఖరాలు
11. కింది వాటిలో 'ఓరోజెనిక్ వర్షపాతం' అని దేనికి పేరు?
    1) చక్రీయ వర్షపాతం
    2) రుతు పవన వర్షపాతం
    3) పర్వతీయ వర్షపాతం
    4) సంవహన వర్షపాతం
12. 'సైక్లోన్' (తుఫాన్) అనే ఆంగ్ల పదం 'కైక్లోస్' అనే గ్రీక్ పదం నుంచి వచ్చింది. దీని అర్థం ఏమిటి?
    1) తీవ్రమైన 2) తిరుగుతున్న
    3) వేగమైన 4) పెరుగుతున్న
13. కింది వాటిలో సరైన అంశం ఏది?
    1) ఖండాల మీద కంటే సముద్రాల మీద వర్షాలు ఎక్కువ కురుస్తాయి
    2) తక్కువ పీడనం ఉన్న ప్రాంతాల్లో, ఎక్కువ పీడనం ఉన్న ప్రాంతాల కంటే తక్కువ వర్షాలు కురుస్తాయి
    3) కొరియాలిస్ ఎఫెక్ట్ భూమధ్యరేఖ వద్ద అధికంగా, ధృవ ప్రాంతాల వద్ద అత్యధికంగా ఉంటుంది
    4) పైవన్నీ సరైనవే
14. సూర్యుడి నుంచి భూమి గ్రహించే ఉష్ణాన్ని ఏమంటారు?
    1) అల్బిడో 2) సౌర వికిరణ సదృశ్యం
    3) సూర్యపుట సాంద్రత
    4) సూర్య కిరణ వ్యాపనం
15. దక్షిణాఫ్రికాలో వీచే వెచ్చని పవనాలను ఏమంటారు?
    1) సైమూన్ 2) యోమా
    3) ప్యూనా 4) బెర్గ్
16. కింది వాటిలో భూ ఉపరితలంపై ఉష్ణోగ్రత క్షితిజ సమాంతర విస్తరణను ప్రభావితం చేయని అంశం ఏది?
    1) సముద్రం తీరం నుంచి దూరం
    2) భూమి జలాల సాపేక్ష విస్తరణ
    3) పవనాలు 4) ఉష్ణోగ్రత విలోమనం
17. కింది వాటిలో ప్రపంచంలో ఉష్ణోగ్రత క్షితిజ సమాంతర విస్తరణను దేని సహాయంతో తెలుసుకోవచ్చు?
    1) సమభార రేఖలు
    2) సమోష్ణోగ్రత రేఖలు
    3) సమ లవణీయతా రేఖలు
    4) సమ వర్షపాత రేఖలు
18. భూఉపరితలం నుంచి ప్రతి వేయి మీటర్ల ఎత్తుకు వెళ్తే కొద్ది ఎన్ని డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గుతుంది?
    1) 2°C 2) 6°C 3) 8°C 4) 5°C
19. ఉత్తరార్ధ గోళంలోని ఏ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి?
    1) తూర్పు వైపునకు వాలు ఉన్న ప్రాంతాలు
    2) పశ్చిమ వైపునకు వాలు ఉన్న ప్రాంతాలు
    3) ఉత్తరం వైపునకు వాలు ఉన్న ప్రాంతాలు
    4) దక్షిణం వైపునకు వాలు ఉన్న ప్రాంతాలు
20. ఏడాది పొడవునా ఒకే దిశలో నిరంతరం వీచే పవనాలను ఏమంటారు?
    1) బోరా 2) ప్రపంచ పవనాలు
    3) చినూక్ 4) రుతు పవనాలు
21. భారమితిలో పాదరస మట్టం 3మి.మీ. అయితే, అది ఎన్ని మిల్లీబార్ల వాతావరణ పీడనానికి సమానమవుతుంది?
    1) 3 2) 4 3) 5 4) 6
22. వాతావరణ ఆర్ద్రత పెరిగితే ఆ ప్రదేశంలో వాతావరణ పీడనం..?
    1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
    3) రెండింటి మధ్య సంబంధం లేదు
    4) తటస్థంగా ఉంటుంది
23. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత ఉన్నప్పుడు కింది వాటిలో సంభవించనిది ఏది?
    1) అల్పపీడనం ఏర్పడుతుంది
    2) వాయు ప్రవాహాలు పైకి తేలిపోతాయి
    3) ఆ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు పవనాలు వీస్తాయి
    4) ఆ ప్రాంతానికి ఇతర ప్రాంతాల నుంచి పవనాలు వీస్తాయి
24. సముద్ర మట్టం వద్ద నమోదైన, ప్రపంచంలోనే అత్యధిక పీడనం 1083.3 మిల్లీ బార్లు. ఇది ఏ ప్రాంతంలో నమోదైంది?
    1) అగాటా 2) మరియానా టిప్
    3) సఖలిన్ 4) లాబ్రడార్
25. హిందూ మహాసముద్రంలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు?
    1) సైక్లోన్ 2) టైఫూన్
    3) హరికేన్ 4) విల్లీ-విల్లీ
26. వృక్షాలు వాతావరణంలోకి నీటి ఆవిరిని విడుదల చేసే ప్రక్రియను ఏమంటారు?
    1) ఉత్సేతనం 2) అవపాతం
    3) బాష్పీభవనం 4) బాష్పోత్సేకం

### సమాధానాలు

1) 4 2) 1 3) 1 4) 2 5) 3
6) 2 7) 1 8) 3 9) 3 10) 4
11) 3 12) 2 13) 1 14) 4 15) 4
16) 4 17) 2 18) 2 19) 4 20) 2
21) 2 22) 1 23) 3 24) 1 25) 1
26) 4

గమనిక: 2017 డిసెంబర్ 5న ప్రచురితమైన 'ఎస్‌జీటీ – సోషల్ స్టడీస్'లో 27వ ప్రశ్నను 'రాజ్యాంగ నిర్మాణాలు వివిధ దేశాల నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?' అని చదువుకోగలరు.